# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 01.05.2019 (బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXX /34/2019 తేది: 26.04.2019

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 35-43 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-28 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 38-45 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- **రభి పంట కోతలను వాయిదా వేయాలి.**
- **కోసిన ధాన్యంను మార్కెట్ కు తరలించకుండా వాయిదా వేయాలి.**
- **మార్కెట్ కు తరలించిన ధాన్యం తడవకుండ టార్పాలిన్ కప్పి వుంచవలెను.**

**మామిడి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో పిందె రాలుట నివారణకు, 0.25 మి.లీ. NAA మందును లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారి చేయాలి.
- మామిడిలో కాయ పరిమాణం పెరుగుటకు 10 గ్రా. 13-0-45 + 1.25 గ్రా. బోరాన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు, 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- మిరపలో తామర పురుగులు మరియు నల్లి ఉధృతి గమనించినట్లయితే నివారణకు, 1.5 గ్రా. డిఫెన్థయూరాన్ లేదా 2 మి.లీ. క్లోర్ఫెనాపిర్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో బూడిద తెగుళ్ళ వ్యాప్తికి అనుకూలం. నివారణకు, 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1 మి.లీ. డైనోకాప్ లేదా 1 మి.లీ అజాక్సి స్ట్రోబిన్ లేదా 0.4 గ్రా. మైక్లోబ్యుటానిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు 2మి.లీ. ఫిప్రొనిల్ లేదా 0.3 గ్రా థయోమిథాక్సిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు 0.4 గ్రా. ఫ్లుబెండమైడ్ లేదా 0.2 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కోళ్ళయాజమాన్యం**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు టీకాలు వేయించాలి.
- కోళ్ళు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగార్స్ ను అమర్చి షెడ్లపై వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి. కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటి దానాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 01.05.2019 (Till Wednesday morning)**

**BulletinNo.XXX/34/2019** **Dt:26.04.2019**

During last three days light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 35-43$^0$C and 21-28$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 38-45$^0$C and 22-30$^0$C, respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- Postpone the harvesting of Rabi crops.
- Postpone transport of produce to the market.
- Cover the produce with tarpaulin if already transported to market.

**Mango**

- Prevent fruit drop in mango by spraying NAA @ 0.25 ml per liter twice at 15 days interval.
- Improve fruit size in mango by spraying 13-0-45 @ 10g per liter + Boron @ 1.25 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Mango. If noticed, control it by spraying Wettable Sulphur @ 3 g or Hexaconazole @ 2ml per liter of water.

**Chillies**

- If incidence of Thrips and Mites are noticed in Chillies. To control, spray Diafenthiuron @ 1.5 g or Chlorfenapyr @ 2 ml per liter of water.
- The prevailing weather conditions are favorable for the incidence of Powdery Mildew diseases in Chillies. To Control, Spray Wettable Sulphur @ 3 g or Dinocap @ 1 ml or Azoxystrobin @ 1 ml or Myclobutanil @ 0.4 g per liter of water.

**Vegetables**

- The prevailing dry weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Shoot & Fruit Borer in Brinjal. To control, spray Flubendiamide @ 0.4 g or Chlorantriniliprole @ 0.2ml per liter of water two times at weekly interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Tomato. Monitor the pest, if noticed control it by spraying Dimethoate @ 2 ml per liter of water.

**Poultry**

- Prevailing weather conditions are congenial for the occurrence of Ranikhet disease in poultry. To prevent the diseases, vaccinate the birds.
- To protect the poultry birds arrange fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers. Feed with wet mash to increase the feed intake and provide cool water for drinking.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**